# త్రివేణి స్కూల్లో ముగ్గుల పోటీ

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం:సంక్రాంతి పండుగ సందర్భంగా త్రివేణి పాఠశాల ఖమ్మంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. అలాగే స్త్రీలకు ముగ్గుల పోటీ పురుషులకు పతంగులు తయారు చేయడంలోనూ పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ పోటీలో పాల్గొని పాఠశాల ఆవరణలో రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి శోభను ఆవిష్కరించారు. రంగురంగుల పతంగులను తయారుచేసి ఆకాశంలో ఎగరేసి రంగుల మయం చేశారు. పంటలు చేతికొచ్చి రైతులంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# తెలంగాణ సమాజం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాగొంతుక,చౌడాపూర్:కుల్కచర్ల,చౌడపూర్ ఉమ్మడి మండలాల ఎస్ఐ అన్వేష్ కుమార్,కుల్కచర్ల మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ చేతుల మీదుగా తెలంగాణ సమాజం తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ పరిగి కాంసెన్సీ ప్రాత్రికేయుడు కే రామస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సమాజం దిన పత్రిక ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రజల ఆధార అభిమానులు పొందుతుందన్నారు. అనతి కాలంలోనే మరింత ప్రజలకు చేరువయ్యేలా అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ప్రజల పక్షాన పని చేస్తున్న తెలంగాణ సమాజం దినపత్రిక యాజమాన్యానికి,పాత్రికేయ మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల,చౌడాపూర్ ఉమ్మడి మండలాల వివిధ దిన పత్రిక,మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ లో శుక్రవారం రోజున విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు,కలెక్టర్, డీఈవో,ఎంఈవోలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు. కలెక్టర్‌గా నిహారిక,డీఈవోగా సోను,ఎంఈవోగా మనోజ్ కుమార్ రెడ్డి పాఠశాలను సందర్శించి పరిశీలించడం,తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల హెచ్ఎంగా హాసిని తో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

